గౌరవనీయ న్యాయమూర్తి ఇలాంగో

క్రిమినల్ అప్పీలు నెంబరు.544/2015

తీర్పు:

I అదనపు జిల్లా సెషన్స్ జడ్జి,శ్రీకాకుళం ఎస్.సి.నెంబరు.6/2014 లోతేది.10-03-2015 నాడు అప్పీలుదారులను దొషులుగా నిర్ణయించి, సి.ఆర్.పి.సి.లోని విభాగము 235(2) క్రింద 5 సంవత్సరములు కఠినమైన జైలు శిక్షను విధించి,ఒక్కొక్కరు రూ.10,000/- జరిమానా కట్టవలెననియు, అలా చేయుటలో విఫలమైతే ఎన్.డి.పి.ఎస్. చట్టము 1985లోని విభాగము 20(బి)(ii)(బి) లోని నేరముల క్రింద 3నెలలు సాధారణ జైలు శిక్ష విధించినందున అట్టి తీర్పును సవాలు చేస్తూ, అప్పీలు దారులు ఎ-1 మరియు ఎ-2 ఈ అప్పీలును క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని విభాగము 374 (2) (క్లుప్తంగా సి.ఆర్.పి.సి) క్రింద దాఖలు చేసిరి.

విన్నాము.

కొంతసేపు వాదించిన తరువాత, అప్పీలుదారుల తరపు న్యాయవాది ముఖ్యమైన విన్నపముపై ఒత్తిడి పెట్టకుండా, అతని వాదనలను విధించిన శిక్షా వరకే కుదించి, విధించిన శిక్ష విషయములో కోర్టువారు దయచూపవలసినదని వేడుకోనెను.

అట్టి విన్నపము దృష్ట్యా,ప్రాసిక్యూషన్ వారి కేసులోని యోగ్యతల గూర్చి, మరియు ఆక్షేపించబడిన తీర్పు విషయమును, ఈ అప్పీలులో, ఈ కోర్టు న్యాయ నిర్ణయము చేసే అవసరము లేదు.

కేసులోని వాస్తవములు పరిశీలించిన తరువాత, ఈ కేసులోని

అప్పీలుదారుల ఆధీనములో నున్న గంజాయి తక్కువ పరిమాణములో కలదు. కాబట్టి, అప్పీలుదారులు తగినంత కాలము ఇప్పటికే జైలు శిక్షను అనుభవించిరి. కాబట్టి, అప్పీలుదారులకు శిక్షను విధించునప్పుడు, ఉదారత చూపవలెనని, ఈ కోర్టు అభిప్రాయపడుచున్నది.

అందువలన ట్రయల్ కోర్టు, అప్పీలుదారులను దోషులుగా నిర్ణయించి విధించిన శిక్షను, నిర్ధారించునపుడు అప్పీలుదారులు ఇంతకు మునుపే అనుభవించిన జైలు శిక్షా కాలమును తీసివేయవలెను.

ఆక్షేపించబడిన తీర్పులో జరిమానా గూర్చి విధించిన, మిగతా భాగము నిర్ధారించబడినది

పైన చెప్పబడిన, జైలు శిక్షలోని మార్పుతో క్రిమినల్ అప్పీలు ఆమోదించబడినది

ఈ అప్పీలులో దాఖలు చేసిన ఇతరత్రా పిటిషన్లు ఏమైనా ఉంటే, అవి కూడా మూసివేయబడినవి

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

*న్యాయమూర్తి రాజా ఎలాంగో*

తేదీ: 07.09.2015